నేడే ప్రారంభము
నియోమాడరన్ లాడ్జి
కాశీశ్వరరావు రోడ్డు
గవర్నరుపేట, ★ విజయవాడ-2.
శాఖాహార భోజన విభాగము - సింగిల్ & డబుల్ రూమ్సు
మడత మంచములు అద్దెకు ఇవ్వబడును.
ఫోన్. నెం. 1155.

Regd No M. 1118

సంపుటం 47 సంచిక 38

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

నేడు, 8-5-60 తేదీన తొలి ప్రజాపీఠంలో గడుపుచున్న ముప్పది రెండవయేడు ప్రారంభిస్తున్నదనియు బ్రిటిల్ పత్రికంపెనీ, మద్రాసు-17, ప్రఖ్యాత బిఫ్కో పుస్తకములను ప్రచురించువారి పుస్తకములపై ప్రజలు చూపు ఆదరాభిమానములకు తమ కృతజ్ఞతను, ప్రకటిస్తు, బిఫ్కో యీకముందుకూడా యిదివరకుగా ప్రజాసేవ చేయ భగవంతుడు అనుగ్రహింప ప్రార్థించుచున్నాము

THIRTY-SECOND YEAR OF SERVICE

సోమవారం 9-5-1960 XXX THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

రహస్య సమాచార సేకరణకే రష్యా పైకి విమానం వెళ్లివుండవచ్చు

ఐసెన్‌హోవర్ జరిపిన విచారణ ఫలితం: వైదేశిక శాఖ ప్రకటన

అమెరికా ప్రభుత్వ అనుమతి మాత్రంలేదని స్పష్టీకరణ

వాషింగ్టన్, మే 8: "ఇనపతెర"కు పైనుక లభించే సమాచారాన్ని సేకరించడానికి "బహుశః" అమెరికా విమానం ఒకటి సోవియట్ గగనమండలంలోకి చొచ్చుకొని పోయి ఉండవచ్చునని, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ జరిపించిన విచారణవల్ల తెలిసిందని అమెరికా విదేశాంగశాఖ నిన్నరాత్రి వెల్లడించింది.

"వాషింగ్టన్‌లోని అధికారులకు సంబంధించినంతవరకు, శ్రీ కృశ్చేవ్ అభివర్ణించిన విధంగా సోవియట్ ఆకాశంలో చొరబడేందుకు ఏ విమానాన్ని అనుమతించలేదు' అని కూడా విదేశాంగశాఖ తెల్పింది.

రాకెట్ ప్రయోగంతో రష్యా భూభాగంలో కూల్చివేయబడిన విమానం గూఢచారిచర్యలు కొనసాగించిందని శ్రీ కృశ్చేవ్ ఆరోపించారు. అమెరికా విదేశాంగశాఖ ఇప్పుడు చేసిన ప్రకటనవల్ల ఈ ఆరోపణను "ఒప్పుకున్నట్లే" భావించవచ్చునని అధికార వర్గాల వారు భావిస్తున్నారు.

ఈ విమానాన్ని నడిపిన పౌర విమాన చోదకుడు తాను రహస్య సమాచారం సేకరించడానికే వచ్చినట్లు అంగీకరించాడని శ్రీ కృశ్చేవ్ ప్రకటించిన తరువాతి 11 గంటలపాటు దర్యాప్తు జరిపి విదేశాంగశాఖ పై ప్రకటన చేసింది.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ జరిపించిన విచారణవల్ల, శ్రీ కృశ్చేవ్ ఆరోపించిన విధంగా సోవియట్ భూ భాగంలోకి వెళ్లడానికి ఏ విమానాన్నీ వాషింగ్టన్‌లోని అధికారులు అనుమతించలేదని స్పష్టమైంది."

"అయినప్పటికీ ఈ పక్క తెర"కు వెనుక అభిం చేయా వచారాన్ని సేకరించే ప్రయత్నంలో ఏ ఆయుధాలు లేని సాధారణ పౌరుడు రష్యా గగనమండలంలో ప్రవేశించి ఉండవచ్చు.

జాతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ తొలుత విమానంగా ఈ వారం ప్రారంభంలో అభివర్ణింపబడిన యు-2 విమానం కార్యక్రమాన్ని దర్శిస్తూ, అన్ని దేశాలు రహస్య సమాచారసేకరణ కార్యక్రమాలలో పాల్గొంటున్నాయనే విషయమై దాపరికం ఏమీ లేదని విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది.

"స్వేచ్ఛావంతం నికంటే సోవియట్ యూనియన్ ఎక్కువగా స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నందున దేశరక్షణ చర్యలుగా ఇలాంటి కార్యక్రమాలు అవసరం" అని విదేశాంగశాఖ వివరించింది.

హఠాత్తుగా దాడులు జరిగే అవకాశాలను తగ్గించేందుకు, ఎక్కడపడితే అక్కడ నిరాటంకంగా విమానాలు సంచరించడం ఉండాలని 1955 లో అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ చేసిన సూచనను ఈ సందర్భంలో విదేశాంగశాఖ ప్రస్తావించింది. ఈ సూచనను సోవియట్ యూనియన్ తిరస్కరించిందని వివరించింది. "హఠాత్తుగా జరిగేదాడుల వల్ల కలిగే ఆపాయాన్ని పరిశీలించేందుకే అయుధాలు ఏమీ ఉండనియు 2 వంటి పౌరవిమానాలు గత నాలుగు సంవత్సరాలనుంచి స్వేచ్ఛా ప్రపంచ సరిహద్దుల వెంట తిరిగాయి." అని కూడా తెల్పింది.

విమానం పంపినవారిపై తీవ్రచర్య: స్టాసెన్ ప్రకటన

వాషింగ్టన్, మే 7: రష్యాలో కూల్చివేయబడిన అమెరికన్ విమానాన్ని "మన సైనికాధికారుల లోపమే ఎంతో ఒకరు" అధినాయకత్వపు పేరాన్ని భిన్నపరచాలనే ఉద్దేశ్యంతో, బుద్ధిపూర్వకంగా, అక్కడకు పంపిఉంటారని, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ కు లోగడ ఆయుధనిపర్జన విషయాలపై సలహాదారుడుగా పనిచేసిన శ్రీ హెరాల్డ్ స్టాసెన్ నేడు ఇక్కడ అన్నారు.

"ఈ విమానం రష్యా భూభాగంలోకి చొచ్చుకొనిపోవటం శ్రీ ఐసెన్‌హోవర్ కు తెలుసునని కాని, లేక ఆయన అనుమతితోనే ఇది వెళ్లిందని కాని నేను నమ్మలేకుండా ఉన్నాను. ఆయనకు తెలియకుండానే ఈ పని జరిగితే, ఇందుకు బాధ్యులైన అధికారులు ఎంత ఉన్నతపదవులలో ఉన్నా సరే వారిని ఆయన తొలగించాలి" అని కూడా శ్రీ స్టాసెన్ సూచించారు.

రష్యా అధ్యక్షునిగా బ్రెజ్నెవ్ నియామకం

అస్వస్థతవల్ల వొరొషిలోవ్ విరమణ

మాస్కో, మే 7: సోవియట్ అధ్యక్షునిగా లియోనిడ్ బ్రెజ్నెవ్‌ను సుప్రీం సోవియట్ నియమించినట్లు "టాస్" నేడు ప్రకటించింది.

ఇప్పటి అధ్యక్షుడు మార్షల్ క్లిమెంట్ వొరొషిలోవ్ ఆరోగ్యం సంతృప్తికరంగా వుంటూ వుండనికారణంచేత పదవీ విరమణ కోరినట్లు కూడా సోవియట్ అధికార వార్తా సంస్థ తెలియజేసింది.

68 సంవత్సరాల వయసుకల వియోనిడ్ ఇల్యిచ్ బ్రెజ్నెవ్ చాలా సంవత్సరాలుగా సోవియట్ అగ్రజులలో ఒకరుగా పరిగణించబడుతున్నారు. ఇప్పుడు ఆయన "సుప్రీం సోవియట్ ప్రెసీడియం అధ్యక్షుని"గనవి పరిపాలనా రన్న మాట.

నేడు సుప్రీం సోవియట్ చివరి సమావేశంలో వొరొషిలోవ్ ప్రకటనను (అభ్యర్థనను) చదివారు.

శ్రీ బ్రెజ్నెవ్ గతియుద్ధం ముందు నుంచికూడా సోవియట్ రక్షణ వ్యవహారాలలో ముఖ్యమంత్రి స్టాలిన్ కార్యదర్శి. 1956 లో జరిగిన 20 వ పార్టీ సమావేశంలో పార్టీ కేంద్ర సంఘం ప్రెసీడియమ్‌కు డిప్యూటీగా ఎన్నికైనారు. మరుసటి సంవత్సరం పూర్తి సభ్యులైనారు.

ద్వితీయ ప్రపంచసంగ్రామకాలంలో ఎర్రసైన్యంలో రాజకీయ శాఖాధికారిగా పనిచేశారు. యుద్ధానంతరం లూకెన్, మోల్డావియాలలో పార్టీతరపున రాజకీయ రంగంలో పాల్గొనిపనిచేశారు. 1947 నుంచి 1949 వరకు లూకెన్‌లో అక్కడి పార్టీ కార్యదర్శి కృశ్చేవ్‌కు సహాయకునిగా పనిచేశారు.

క్రమశిక్షణ చర్య

ముఖ్యమంత్రి విమర్శకు శ్రీ సుబ్బారెడ్డి జవాబు

నెల్లూరు, మే 8: ఇటీవల ప్రజాకాంగ్రెసు ఎన్నికల సంధానికి తాము పోటీచేయటం క్రమశిక్షణకు విరుద్ధమేమో కాదనీ, ఈ సందర్భంలో ముఖ్యమంత్రి సిద్ధనుంచి మంత్రులెవరికీ ఆదేశమేమీ రాలేదనీ స్థానిక పంచాయతీ మంత్రి శ్రీ ఎం. సి. సుబ్బారెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఈపోటీని గూర్చి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య చేసిన వ్యాఖ్యానాలను విలేఖరులు తిమదృష్టికి తీసుకొనిరాగా శ్రీ సుబ్బారెడ్డి పైవిధమైన్ని వెల్లడించారు. తమ చర్యకు విచారించటం లేదనికూడా ఆయన అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇంకా ఇలా చెప్పారు: కాంగ్రెసు సంస్థ వ్యవహారాలలో ముఖ్యమంత్రి జోక్యం లేకుండా ఉండవలసింది. అంతేకాక పోటీ లేవు జరుగుతుందనగా ఎన్నికల సంఘంలో నివేదించాలని వారు అడక్కి ఉన్నదనీ ఆ అవకాశం ఇవ్వకపోతే పోటీ చేసినదని ముఖ్యమంత్రికి తెలపగా కాంగ్రెస్ ఈ పోటీ జరిగినందుకు ఎవ్వరు ఆశ్చర్య పడనవసరం లేదు.

ఉద్యోగులకు తెలుగు జ్ఞానం: ప్రభుత్వ ఆదేశం

హైదరాబాద్, మే 7: తెలుగురాని ఉద్యోగులు కార్యనిర్వహణకు కావలసిన తెలుగు జ్ఞానము సంపాదించుటకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రభుత్వమువారు వివిధ శాఖాధిపతులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు పంపారు.

మణిపూర్ సరిహద్దులో నాగ విద్రోహులతో సంఘర్షణ

షిల్లాంగ్, మే 7: మణిపూర్ సరిహద్దునగల ఉత్తరకాచార్ కొండల్లో అస్సాం పోయింపోలీసులు, ఒక నాగ విద్రోహులకుప్పుతో నిన్న తలపడ్డట్టు ఎనిమిదిమంది నాగవిద్రోహులు తూటాలు తగిలినట్లు, ఇంకా అనేకమంది గాయపడ్డట్లు నెడిక్కడ అధికారవర్గాలకు అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

సుమారు 15 మందిదాకా ఉన్న ఈ విద్రోహ సమూహం మరణపాకులు వైఫల్లు, తదితర కీలు ఆయుధాలతో ఉత్తరకాచార్ కొండలో నివాసాలకు అనే ప్రదేశానికి ప్రవేశించినదనీ ఉద్దేశ్యమే నాగ విద్రోహులు ఎదురైనప్పుడు పోరాటంలో ఎనిమిదిమంది నాగవిద్రోహులు మరణించటమూ, ఒకవ్యక్తి పట్టబడటమూ, ఇంకా అనేకులు తుంటినాకా గాయపడటమూ జరిగిందనీ, ఈ వర్గాలవారు కేర్కొన్నారు. మిగతావారు పుక్షతిగాత్రులను తీసుకొని పారిపోయారు.

ఈ పోరాటంలో ఒక సూత్రధారి ఆగు రెవ్వరు. బోలెడంత మంగుళుండు సామగ్రి, ఒక గోతింపిండా మందులు, ఒక దస్త్రంపుస్తకాలు, కొన్నిపత్రాలు పోలీసులకు స్వాధీనం అయినాయి.

పోలీసుబృందంలో ఎవరికీ ఎలాంటి హాని జరుగలేదు.

ఇంతకు పెద్దఎత్తున పోరాటం జరిగి తమ్రపాకులు లభించగా - నే మంచి విద్రోహులు మరణించటం, 1958 సిమ్మట ఇది రెండవదిగా.

మైసూరు గవర్నర్ శ్రీ కాసా రాజ్ వాడియార్ ఇటీవల ఘనా రాజధాని అక్రా సందర్శించినప్పుడు వారి గౌరవార్థం విందు జరిగింది. చిత్రంలో ఎడమనుంచి కుడికి వరసగా వున్నవారు: (1) శ్రీమతి కొర్సాపతి (ఘనా ప్రధాన న్యాయమూర్తి భార్య) (2) శ్రీ ఖుజీ చండీ (ఘనాలోని భారత హైకమిషనర్) (3) శ్రీమతి కొజో బోట్సియో (ఘనా ఆర్థిక వ్యవహారాల మంత్రి భార్య) (4) లార్డ్ లిస్టోవెల్ (ఘనా గవర్నర్ జనరల్) (5) శ్రీమతి ఖుజీ చండీ పతి (6) మైసూరు గవర్నర్ (7) పరి ఆస్కూకోర్సా (ఘనా ప్రధాన న్యాయమూర్తి (8) శ్రీ కొజో బోట్సియో.

'రాడార్ రహస్యాల అన్వేషణే అమెరికా విమానం లక్ష్యం'

కృశ్చేవ్ ప్రకటన: వైమానికుని విచారణకు సన్నాహాలు

మాస్కో, మే 7: మే ఒకటవ తేదీన సోవియట్ యూనియన్‌లోకి 1250 మైళ్ళకుపైగా చొచ్చుకొనివచ్చి దాదాపు నాలుగు గంటలసేపు విహరించి సోవియట్ రక్షణ స్థావరాల ఫొటోలు తీసిన అమెరికన్ విమాన చోదకుడు ఫ్రాన్సిస్ గారీ పవర్స్ (30 సూటీతంగా వున్నారని, గూఢచారి చర్యలు సాగించినందుకు ఆయనను విచారించడం సముచితమని ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు సుప్రీంసోవియట్‌లో ప్రకటించారు.

విమానం ఒక వేళ పడగొట్టబడితే రష్యనుల చేతిక్కకుండా ఆత్మహత్య చేసుకొనేందుకు వైమానికునికి "విషపుసూది' యిచ్చివున్నారని అయితే అతడు దానిని వినియోగించక, విజెక్టర్ ద్వారాకాక పారాచూట్‌తో సురక్షితంగా దిగి పశ్చాత్తాపం పొందలేదని అన్నారు ఆక్సిజన్ అందక పోవడం వల్ల ఆయనకు స్పృహతప్పి, రష్యాలో పౌరబాటున చొరబడ్డారన్న అమెరికా వాదం అసత్యమని ఇదేరుజువు చేస్తున్నదన్నారు.

"అమెరికాకు సైనిక స్థావరాలిచ్చిన పాకిస్తాన్, టర్కీ, నార్వేలు నిస్సత్తితో (అనగా రష్యాకు) చెలగాటమాడుతున్నవి. జాగ్రత్త! జాగ్రత్త!" అని కృశ్చేవ్ హెచ్చరించారు.

"దొంగను పట్టుకొన్నాం"

ఏప్రిల్ తొమ్మిదవ తేదీన అమెరికా విమానం సోవియట్ ఆకాశ ప్రాంతంలోనికి చొచ్చుకొనిరావడంపై రష్యా ఆక్షేపణ తెల్పగా అది అబద్ధమని వాషింగ్టన్ నిరాకరించింది. ఇంతకాలమూ వేచివుండి ఇప్పుడు దొంగను పట్టాము. దొంగ మా చేతుల్లో వున్నాడు. ఆయన తీసిన ఫోటోలు మీ ముందు (సుప్రీం సోవియట్ సభ్యుల ముందు) పెట్టాను. ఇంకా అనేక రహస్యాలు మనచేతుల్లో వున్నవి. ఇంతటి ప్రత్యక్ష చేలానికి బాధ్యులైన వారు తప్పు తోసిపుచ్చుకోలేరు" అనికూడా శ్రీ కృశ్చేవ్ నొక్కి చెప్పారు.

టర్కీలోని అడానా సమీపంనుంచి అమెరికా విమానం వచ్చిందన్నారు. సోవియట్ స్వయం తోడితాన్ప్రాల, రాడార్ రక్షణ స్థావరాల ఫోటోలు తీయడంకోసం విమానాన్ని పంపారన్నారు. వైమానికుడు సోవియట్ సమీపపరి స్థావరాల ఛాయాచిత్రాలు తీశారన్నారు. ఆయన ఈ వరకు రాడార్ ఏర్పాట్లను పరిశీలించే ఉద్దేశంతో చాలాసార్లు సరిహద్దు దాటి వుగా సంచరించివున్నారని చెప్పారు.

ఒక వేళ రహస్యాల కోసమే పడితే రహస్యాలు బెల్లడించకుండా ఆత్మహత్య చేసుకునేందుకు వైమానికునికి అమెరికనులు పద్దు యిచ్చినట్లు విమర్శకులన్నీ నొక్కి ప్రతిపాదించుకు మా పిస్తానని శ్రీ కృశ్చేవ్ వెల్లడించారు. "వారి తరఫున సాంపిల్సు" తీసుకొంటానికి ఆ విమానం వెళ్ళినట్లు అమెరికా లోగడ చేసిన ప్రకటనను సోవియట్ ప్రధాని ప్రస్తావించి ఆ విమానంలోవున్నదంతా "దాదాపు పాడుగ్రి" అనీ దానిని త్వరలో వేరే దేశాలకు ప్రతి కాపీ ప్రతినిధులకు చూపుతామని చెప్పారు.

సోవియట్ ఆకాశ ప్రాంతంలోనికి చొచ్చుకొనివచ్చిన అమెరికన్ విమానాన్ని పడగొట్టవలసిందని సోవియట్ ప్రభుత్వమూ ప్రధాని శ్రీ కృశ్చేవ్ స్వయంగానూ ఆదేశం ఇచ్చివున్నట్లు మార్షల్ ఆండ్రీ గ్రెచ్కో వెల్లడించారు. 12 మైళ్ళఎత్తున, గంటకు 500 మైళ్ల వేగంతో పోతూవున్న అమెరికన్ విమానాన్ని రష్యన్లు తమ ప్రధానిఆజ్ఞ అందీఅందడంతోటే రాకెట్‌తో ఒకేఒక దెబ్బతో ప్రేల్చివేశారు.

అమెరికా విమానాన్ని కూల్చివేసిన సోవియట్ వైమానికుడికి సభ్యులకు ఉన్నతమైన ర్యాంకులు యివ్వనున్నట్లు శ్రీ కృశ్చేవ్ నేడు సుప్రీం సోవియట్‌లో ప్రకటించారు.

ఐక్కు సంగతి తెలియకపోతే మరీ ప్రమాదం

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు తెలియకుండా విమానం రష్యా ప్రాంతానికి పంపబడితే అది మరీ ఉపద్రవకరమంటూ శ్రీ కృశ్చేవ్ యిలా వ్యాఖ్యానించారు.

"అమెరికా విమానం రష్యా ఆకాశ ప్రాంత అతిక్రమణ గురించి తనకేమీ తెలియదని శ్రీ ఐసెన్‌హోవర్ చెప్పివున్నారు. ఆయన మాటలు నిజమైనట్లయితే మేము అభినందిస్తాం. అయితే ఆయన చెప్పింది నిజమైతే గురి ప్రమాదం. అమెరికాలో సైనికులు యుద్ధనిపుణులు పెత్తనమని ఇంగువట్ల కనిపిస్తూ మాతున్నది. సరిహద్దుల అతిక్రమణ వంటి విషయాలలో సైనికులే నిర్ణయాలు చెయ్యగల స్థితివచ్చిందంటే ప్రపంచశాంతికి ఇంతకుమించిన ఉపద్రవం మరొకటి వుండదు.

సైనిక పాటవం పెరుగుదల

ఒక్కసారిగా, ఒక్క ప్రమాదం కొట్లాది ప్రజల నిండు ప్రాణాలను నిలవునా తీయవచ్చు. అందుచేత సన

(4 వ పేజీ చూడుడు)

ఢిల్లీలో ఇద్దరు పాపల నజీవ దహనం

న్యూఢిల్లీ, మే 7:—పాత ఢిల్లీలోని మోరీ దర్వాజా ప్రాంతంలో గతరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది ఇద్దరు పిల్లలు నజీవంగా తగులబడిపోయినారు. మరిఇద్దరికిబొబ్బలు లేచినవి సుమారు నూరు పూరిళ్లు చాలా బండ్లు పరశురామప్రీతి అయినవి. పలువురు ఆశ్రయం కోల్పోయినారు.

భారత వైఖరిపై చైనా పత్రిక దుష్ప్రచారం

ఢిల్లీ చర్చలలో మొండితనం ప్రదర్శించినట్లు విమర్శ

హాంకాంగ్, మే 7: చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లైతో భారతదేశం ఒక ఒప్పందానికి రానందుకు చైనా అధికార వార్తాపత్రిక 'పీపిల్స్ డెయిలీ' ఒక కొత్త దాడి ప్రారంభించింది.

చైనాకు నైఋతిదిశగా ఉన్న ఒక ఇరుగుదేశం, సరిహద్దు వివాదాలపై ఎంతకూ తన భావాలనే చైనామీద రుద్దటానికి యత్నిస్తున్నదని నిందిస్తూ ఈ పత్రిక వ్రాసిన మూడుపేజీల వదాల సంపాదకీయం ఇప్పుడు ఇక్కడ అందింది. ఆ సరిహద్దు వివాదాలు సామ్రాజ్యవాద చరిత్రపై ఆధారపడిఉన్నట్లు గూడా అందులో ఉంది.

భారతదేశంఅని పేరు పెట్టకుండా చైనాతో గల తన సరిహద్దు వివాదాలను స్నేహపూర్వకమైన సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలన్న అభిలాష ఆ ఇరుగుదేశానికి లేదని 'పీపుల్స్ డెయిలీ' తెగవాడింది. ఇంకా పైగా చైనాను 'సామ్రాజ్యవాద దేశంగానూ, దురాక్రమణ జరిపినట్లుగానూ" చిత్రించటంద్వారా అభాండాలు వేస్తున్నట్లు గూడా ఈ పత్రిక వ్రాసింది

నేపాల్, బర్మాలతో గల సరిహద్దు వివాదాలను పరిష్కరించుకుని ఆ దేశాలతో చైనా స్నేహపూర్వకమైన సంబంధాలను చేసుకొని ఉన్నందువల్ల అలాంటి సామ్రాజ్యవాద అభివృద్ధినిరోధక శక్తులు దురదృష్టకరమని చైనా అధికారవార్తాపత్రిక రాసింది.

చాలా కాలంగా పరిశీలకులు అనుమానిస్తూనే ఉన్నట్లు సరిహద్దు వివాదాల విషయంలో భారతదేశాన్ని ఇతర దేశాల నుంచి వేరుచేయటానికి చైనీయులు యత్నిస్తున్నారన్న భావాన్ని చైనా పత్రిక ధృవపరచింది.

ఈ సందర్భంలో బర్మా, నేపాల్ దేశాల సముజ్జ్వల ఉదాహరణను కీర్తించి భారతదేశాన్ని మ్యాన్ పరచటమే పీకింగ్ పత్రిక ఉద్దేశ్యమైనట్లు సమీపిల్ల బోధపడుతున్నది.

చైనా భారతదర్పలు విఫలమైనట్లు అంగీకరిస్తూ మళ్ళీ వెంటనే ఈ వైఫల్యానికి బాధ్యత మాదికాదు అని తిరువాత వాక్యంలో ఈపత్రిక తెలిపి ది.

దర్పల వైఫల్యాన్ని గురించి ఇంత వ్రాసినప్పుడు ఈఉభయ దేశాల ఉద్యోగులతో సంఘం నియమించటాన్ని గురించి ఒక్కముక్క కూడా ఈ సంపాదకీయంలో లేదు.

అయితే వైరృతి దిశలోని తమ

(4 వ పేజీ చూడుడు)

ప్రజా సౌకర్యాలకై నల్గొండ జిల్లాకు 143 వేలు మంజూరు

హైదరాబాద్, మే 7: పంచాయతీల చనుబాయి నిధినుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు నల్గొండజిల్లా పరిషత్‌కు రు 1 లక్షా 43 వేలు మంజూరుచేశారు.

వెనుకబడి, ప్రజలకు సౌకర్యాలు కల్పించలేకుండావున్న పంచాయతీల కోసం ఈ నిధి ఏర్పాటుఅయింది.

ఈ మొత్తాన్ని జిల్లా పరిషత్ నుంచి నీటి సరఫరా పథకాలు, మురుగు కాలవలు, పాయఖానాలు, గ్రామసత్రాల నిర్మాణమునకు వినియోగిస్తుంది. నిర్మాణమునకు అయ్యే ఖర్చులో సగము విరాళముగా ఇస్తారు. మిగతా సగమును పంచాయతి నిధినుండి, ప్రజల విరాళములతో భర్తీ చేసుకోవలవుంది.



ఇండియాలో సోల డిస్ట్రిబ్యూటర్లు: పారీ & కంపెనీ లిమిటెడ్.

రవీంద్రుని రచనలు

తెలుగు అనువాదం

హైదరాబాదు మే 7: టాగూరు రచనలు (101 పద్యాలు 7 నాటకాలు, 8 కథలు 21 ధారావికలు రెండు సంపుటాల వ్యాసములు) ను తెలుగులోకి అనువదించాలని కేంద్ర సాహిత్య అకాడెమి తెలుగు సలహా సంఘము వారు నిశ్చయించారు. నిన్న జరిగిన సమావేశములకు డాక్టరు వేదవాణి గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

1961 మే లో పలు గురుదేవ శతజయంతి నాటికి ఈ అనువాదాలను సిద్ధము చేయాలని చూస్తున్నారు.

తెలుగులో అకాడెమీ చేసిన కృషిని కూడా పలువురు సంఘం వారు సమీక్షించారు.

ఇంతవరకు కథానికలు, కావ్యములు, ఇంకా మరికొన్ని పుస్తకాలు ప్రచురించబడ్డాయి. శ్రీ కొటూరి వెంకటేశ్వరరావు సంపాదకత్వమున వెలువడిన కావ్యములను ఉప రాష్ట్రపతి నిన్న అఖిల భారతీ తెలుగు రచయితల మహాసభలలో విడుదల చేశారు.

ఇకముందు సమావేశాలను ఆంధ్ర ప్రదేశ్ వివిధ ప్రాంతాలలో జరుపనలవారు.

రొడీషియా న్యాసాలెండ్ సమాఖ్య విచ్ఛిత్తి

డా. ఖండా పట్టుదల

లండన్, మే 6: రొడీషియా, న్యాసాలెండ్ ల సమాఖ్యను విచ్ఛిన్నం చేయటం ఒక్క తేతన అభివృద్ధి మినట్ల న్యాసాలెండ్ ఆఫ్రికన్ నాయకుడు డాక్టర్ హేస్టింగ్స్ బండా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

కొత్త రాజ్యాంగాన్ని గురించి తామంతా క్రిద్ధపహిందటం లేదన్నారు.

ఇంఫాల్ లో ఆరుగురి అరెస్టు

ఇంఫాల్, మే 6: 144 వ సెక్షన్ ను ఉల్లంఘించి మణిపూర్ కు బహిష్కారయుతి ప్రభుత్వం కావాలని కోరుతూ ఒక వర్గంవారు నేడిక్కడ ప్రదర్శనలు జరిపిన సందర్భంలో పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు.

పోలీసులు ఇవాళగూడా కవాతు తిరుగుతున్నారు.

క్రీడారంగం

గోల్డ్ కప్ ఫైనల్ లో బర్మా షెల్

ఒక్కగోలుతో ఉత్తర రైల్వేపై గెలుపు

బొంబాయి, మే 7: బొంబాయి గోల్డ్ కప్ హాకీ టూర్నమెంటులో నేడు బర్మా షెల్ స్పోర్ట్స్ క్లబ్ (బొంబాయి) జట్టు ఒక్కగోలుతో ఉత్తరరైల్వే (ఢిల్లీ)ను ఓడించి ఫైనల్ చేరుకున్నది. ఈ జట్లకు పోటీ జరగడం ఇది మూడవ పర్యాయం.

ఉత్తరార్థంలో ఆట ప్రారంభమైన మొదటినిమిషంలో బర్మా షెల్ ఆటగాళ్ళు ఒక పెనాల్టీ కార్నర్ సాధించారు. వాల్టర్ డీసోజా కొట్టినబంతి రైల్వే గోల్ కీపర్ బల్ బీర్ సింగ్ 'పాడ్స్' కు తగిలి తూలపడినది. బర్మా షెల్ సెంటర్ ఫార్వర్డ్ ఒక్క అంగలో దానిని దొరకపుచ్చుకొని గోలు చేశారు.

ప్రథమార్థంలోను ద్వితీయార్థంలోనుకూడా రైల్వేఆటగాళ్ళకు గోలు చేయడానికి అనేక అవకాశాలు లభించినవి. కాని వారు వాటిని వినియోగించుకొనలేకపోయారు. ముఖ్యంగా బర్మా షెల్ గోల్ కీపర్ డీసిల్వా కొప్పుగా ఆడి ఎదిరిపక్షం ఫార్వర్డ్ దూసుకాడులను విజయవంతంగా ప్రతిఘటించారు.

జట్లు: బర్మా షెల్ — ఇండీసిల్వా, పి. జోసెఫ్, డెల్లియు. డీసోజా, ఒ. బ్రగాంజా, ఎ. వాస్, పూనావాలా, ఇ. కెల్లిస్, ఎ. మిడిల్ కోట్, ఎ. పాక్స్ బీ, హెచ్. అబ్రహాం, ఆర్. సింటో.

ఉత్తర రైల్వే—బల్ బీర్ సింగ్, రంజిత్ సింగ్, బాలకిషన్ సింగ్, త్రిలోచన్ సింగ్, సుహిందర్ లాల్, హరి శంకర్, సుఖదేవ్ సింగ్, జోగిందర్ సింగ్, అహసన్ అలీ, కిరపాల్ సింగ్-గురుదయాళ్ సింగ్.

బెయిటన్ కప్ హాకీ పోటీ డ్రా

కలకత్తా, మే 7: బెయిటన్ కప్ హాకీ టూర్నమెంటు సెమిఫైనల్ రౌండులో ఈస్టర్న్ మహాన్ బగాన్ క్లబ్ (కలకత్తా) జట్టుకు, ఇండియన్ కోర్ (కర్కీ) జట్టుకు జరిగినపోటీ డ్రా అయినది. ఉభయ పక్షాలు గోలు చేయలేదు.

ఈ జట్లకు తిరిగి రేపు పోటీ జరుగుతుంది.

ఫుల్ వుకు ఎఫ్. ఎ. కప్ ఫైనల్ లో బ్లాక్ బర్న్ రోవర్స్ పై గెలుపు: 3-0

లండన్, మే 7: ఫుల్ వర్ తమ్ పన్ వాండరర్స్ జట్టు నేడు ఇక్కడ ఫైనల్ లో 3-0 గోల్సుతో బ్లాక్ బర్న్ రోవర్స్ ను ఓడించి ఇంగ్లీషు ఫుట్ బాల్ అసోసియేషన్ కప్ గెలిచినది. ఈ పోటీలో రోవర్స్ లెఫ్ట్ బాక్ జేవ్ వలాన్ కు కుడికాలు విరిగినది.

డేవిస్ కప్ తూర్పు మండలం ఫైనల్

మనీలా, మే 7: డేవిస్ కప్ టెన్నిస్ టూర్నమెంటు తూర్పుమండలం ఫైనల్ లో పిలిప్పీన్స్ భారతదేశాలపోటీ ఇక్కడ మే 21, 22, 23 తేదీలలో జరగాలని సూచిస్తూ ఫిలిప్పీన్ అంబాస్సాడర్ ఎస్ట్రెటికి సమాఖ్య నేడు తంతిద్వారా భారతీయ అధికారులకు ఒక సందేశం పంపినది. ఈ ఫైనల్ మే 28, 29, 30 తేదీలలో నిర్వహించాలని ప్రతిపాదిస్తూ భారతదేశం పంపిన సందేశానికి ఇది సమాధానం.

సింహళం ఫుట్ బాల్ పోటీలు

కొలంబో, మే 7: సింహళం ఫుట్ బాల్ సంఘం ఇన్విటేషన్ టూర్నమెంటు రెండవ సెమిఫైనల్ లో నేడు లో కంట్రీ (దక్షిణం) జట్టు 8-1 గోల్సుతో లో కంట్రీ (ఉత్తరం) ని ఓడించినది. ఫైనల్ లో లో కంట్రీ (దక్షిణం) జట్టుకు మైసూరు రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం జట్టుకు పోటీ జరుగుతుంది.

డెర్బీషైర్ 108 పరుగులకు అవుటు

దక్షిణాఫ్రికా జట్టుతోపోటీ

డెర్బీ, మే 7: దక్షిణాఫ్రికా జట్టుతో నేడు ఇక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో డెర్బీషైర్ జట్టు 108 పరుగులకు అవుటుఅయినది. ఆట ముగిసేవరకు దక్షిణాఫ్రికా జట్టు మూడువికెట్లకు 187 పరుగులు చేసినది.

డెర్బీషైర్ ఇన్నింగ్సులోదక్షిణాఫ్రికా బౌలర్లలో ఆడ్ కాక్ 30 పరుగులకు 3 వికెట్లు, గ్రిఫన్ 17 పరుగులకుమూడు, పాతికారీ 49 పరుగులకు మూడువికెట్లు తీసుకున్నారు.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్సులో కాప్టన్ కె. మెక్లీన్ రెండుగంటలు పైగా బాట్ చేసి ఆవుటుకాకుండా 60 పరుగులు చేశారు. ఏడుబౌండరీలు కొట్టారు. ఏలేతోపాటు రెండవ వికెట్ కు 184 పరుగులు చేశారు.

ప్రెసిడెన్సీ ఫుట్ బాల్ పోటీ డ్రా

మద్రాసు, మే 8: ప్రెసిడెన్సీ సూపర్ ట్రోఫీ ఫుట్ బాల్ టూర్నమెంటు సెమిఫైనల్ రౌండులో గత వాయంకాలం సికిందరాబాదు బ్లూస్ కు మదురాష్ట్ర పోలీసుజట్టుకు జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయపక్షాలు గోలుచేయలేదు. ఈ జట్లకు తిరిగి ఈ సాయంకాలం పోటీ జరుగుతుంది.

హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం

హైదరాబాదు, మే 7: భారత ఒలింపిక్ హాకీ జట్టు ఎన్నికకు ప్రాతిపదికగా ఆటగాళ్ళకు శిక్షణ కరిపే నిమిత్తం ఏర్పాటుచేసిన శిబిరం నేడు ఇక్కడి పోలీస్ స్టేడియమ్ లో ప్రారంభమైనది. ఈ శిబిరం మూడు వారాల పాటు సాగుతుంది.

శిక్షణ పొందడానికి ఎన్నికైన 89 మంది ఆటగాళ్ళలో 16 మంది ఇక్కడికి చేరినారు.

హైదరాబాదు హాకీ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. కాంబియార్ శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ టి.పి. ఎస్. బోగా కూడ హ్యాకతనవాల పరికరాలు, పోటీ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఆర్. దయాకిషన్ ప్రసంగించారు.

మైఖేల్ తాల్ కు ప్రపంచ చతురంగం ఛాంపియన్ షిప్

21 వ ఆట డ్రా కావడంతో బాట్వినిక్ పై గెలుపు

మాస్కో, మే 7: లట్వియా ఆటగాడు మైఖేల్ తాల్ నేడు ప్రపంచ చతురంగం ఛాంపియన్ షిప్ గెలిచారు.

ప్రపంచ ఛాంపియన్ మైఖేల్ బాట్వినిక్ కు, తాల్ కు నేడు ఇక్కడ జరిగిన 21 వ ఆట డ్రా అయినది. దానితో తాల్ కు 12.5 పాయింట్లు లభించినవి. బాట్వినిక్ 8.5 పాయింట్లు సంపాదించారు

ఈ పోటీలో మొత్తం 24 ఆటలు మాత్రమే జరుగుతవి. ఛాంపియన్ షిప్ గెలుపొందడానికి 12.5 పాయింట్లు చాలు. తాల్ కు విజయం లభించినది. ఆయన వయసు 23 సంవత్సరాలు.

ప్రాంతీయ భాషలకు ప్రథమ స్థానం

డాక్టరు రామకృష్ణారావు అభిప్రాయం

హైదరాబాదు, మే 7: భారతీయ భాషలను గురించిన తరువాత ఇంగ్లీషు ప్రమాణము తగ్గటం సహజము. భాషా రాష్ట్రాలు ఏర్పడిన తరువాత ప్రాంతీయభాషకు ప్రథమస్థానము తప్పదు అని కరళ గవర్నరు డాక్టరు బూర్గుల రామకృష్ణారావు అన్నారు.

గవర్నరు బుధవారం సాయంత్రం తమగౌరవార్థం ఖయిరతాబాద్ లో దక్షిణభారత హిందీ ప్రచారసభ ఏర్పాటు చేసినసభలో మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో హిందీబోధనను నిర్బంధము చేయవలచినందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించారు.

జాతీయభాష హిందీకి రెండవస్థానములో వుంటుందని అంతర్జాతీయ వ్యవహారాలకు ఇంగ్లీషు తప్పదని శ్రీ రామకృష్ణారావు చెప్పారు.

కేరళలో హిందీ ప్రచారము బాగా జరుగుతోందనీ, హిందీ పండితులకు సహాయం చేసేదని నిమిత్తము ఒక ప్రత్యేక ఉద్యోగిని కూడా నియమించారని తెలియజేశారు. మద్రాసులో మాత్రము ద్రవిడ స్థానము కొనసాగినవారు హిందీని వ్యతిరేకిస్తున్నారనీ వీరివ్యతిరేకతవల్ల ప్రజలలో హిందీపట్ల ఆదరం ఎక్కువ అయిందనీ అన్నారు.

దక్షిణభారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర) ఉపాధ్యక్షుడు డాక్టరు యం. చెన్నారెడ్డి కరళగవర్నరుకు స్వాగతము చెప్పారు. కార్యదర్శి శ్రీ బాలచంద్రజోషీ అభినందన పత్రము సమర్పించారు. శ్రీ లక్ష్మీనారాయణశర్మ వందనము అర్పించారు.

కనకారావుకు సన్మానం

విజయవాడ, మే 8: తిమ్మనపల్లి కళ్యాణస్థాపకుడు శ్రీ సుంకరకనకారావు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమింపబడినందుకు అరుణోదయ సంగీత నాట్యమండలి ఆయనకు సన్మానం చేసింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు రైల్వేడివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. త్రినాథరావు అధ్యక్షత వహించారు. అరుణోదయమండలి 14 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను శ్రీ సింగరి లక్ష్మీకాంతం ఆవిష్కరిస్తూ, నాటకకళ పుట్టుపూర్వోత్తరాలను వివరించారు. స్త్రీలవేషాలు ఆడవారు వేయడంలో కొన్నిచిక్కులున్నాయనీ, పురుషులు స్త్రీపాత్రలను వేయడమే బాగుంటుందనీ అన్నారు. మండలి కృషిని అభినందిస్తూ శ్రీ కనకారావుకు నాటకకళపట్ల గల ఆసక్తికి, పట్టుదల ప్రశంసనీయమన్నారు.

నాట్యమండలి అధ్యక్షుడు శ్రీ ఇతిటూరి శేషేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు చింతాపర్వారావు, అయ్యంకి వెంకటరమణయ్య, పైడిపాటి సుబ్బరామశాస్త్రి, సుబ్బారావు ప్రభృతులుకూడ మాట్లాడారు.

శ్రీ కనకారావు సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తిమ్మనపల్లి కళ్యాణ పలసినదిగా కోరారు.

శ్రీ శేషేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్ వార్తలు

హైదరాబాద్, మే 8: డాక్టరు యం. చెన్నారెడ్డి మే 9 తేదీన హైదరాబాద్ లో రెండవజట్టు పంచాయతీ సభ్యుల శిక్షణా తరగతులకు ప్రారంభోత్సవం జరుపుతారు. సమితి అధ్యక్షుడు శ్రీ వీర సుల్తాన్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

* * *

కాచిగూడా నందల కాంగ్రెసు కార్యాలయము నకు నిండోలి అడ్డలో ప్రారంభోత్సవము జరుపుతూ జంటనగరాల కార్పొరేషనులు కోరిన పైనే ప్రభుత్వము వారు సుధ్యప్రదేశ్ నుంచి ఆహారధాన్యాలు తెప్పించి హైదరాబాద్ లో నిల్వ చేశారని నగర ఎన్నికలసంఘం కన్వీనరు శ్రీ ఎర్రం సత్యనారాయణ చెప్పారు.

* * *

సికింద్రాబాద్, సికరెలు ఫ్యాక్టరీ పనివారు మే 4 నుండి సిబ్బంది తగ్గింపుకు అనుమతిగా, వైశాఖింపు సమ్మె సాగిస్తున్నారు.

* * *

భీకం బజారు తంతి తపాలా కార్యాలయంలో ఇంగ్లీషు బోర్డులను తుడిచివేయుటకు ప్రయత్నించినందుకు పోలీసులు నిన్న సోషలిస్టు కార్యకర్తలు శ్రీయుతులు కృష్ణారెడ్డిని శివరత్నగిరిని అరెస్టు చేశారు.

కాంగ్రెస్ సోషలిజం

[నిన్నటి తరువాయి]

"సోషలిజాన్ని నిర్మిస్తూన్న దేశాన్ని గురించి ప్రాశేటప్పుడు చరిత్రకారులకానీ, రాజకీయ పేత్రులుకానీ, తత్వవేత్తలుకానీ, ఆర్థిక శాస్త్రవేత్తలుకానీ వాళ్ళ అభిప్రాయాల మాట ఎట్లా ఉన్నా కోట్లకొలది ప్రజలు కష్టపడి నిర్మిస్తున్న యీ ఆధునిక సోషలిజమని పేర్కొన్నారు. ఆత్మప్రత్యయవాదియైన భావవాది అయితే చేరుమాట. కానీ నెహ్రూగారు దీనికి ఒప్పుకోరు."

కొంతికాలం తరువాత శ్రీ యాడిన్ ఈవిధంగా వ్రాశారు: "నెహ్రూ సోషలిజానికి, కమ్యూనిజానికి పోటీ పెట్టారు. ఐనా మార్క్సిజం, లెనినిజం ప్రకారం ఈ రెంటికీ విడదీసే హద్దు ఏదీలేదు. కమ్యూనిజానికి రెండు దశలున్నాయి. ఒకటి దిగువదశ. లేక మొదటిదశ. రెండవది ఉన్నతదశ లేక రెండవదశ. దీనికి మరో వ్యాఖ్యానం కొన్నిటం అసలు ఎమస్యయొక్క శాస్త్రీయ విశదీకరణతో సిద్ధపడ్డ మూడో దశ ఎదుట కనిపించే ప్రగతిని నిర్లక్ష్యం చేయ్యడమూ అనిపించుకుంటుంది. "ఇది ప్రపంచ కమ్యూనిజం యొక్క భారతి - కాబట్టే మనమంతా బాధపడ్డా, ఎంతిసోషలిజం అనే పేరెంటు ద్వారా సూచిత ప్రమాణాన్ని తియారు చేస్తామన్నా కొంత తికమక తప్పటం లేదు. ఒక దృష్ట్యా సోషలిజం అనే మాటతో మనకు స్ఫురించేభావాలను కాంగ్రెసు నిర్వచించలేనిదశలో పడిందేమోననిపిస్తుంది. అయినా ఆ మాటను మదలటంలేదు. ఇదీ ఈనాటి పరిస్థితి.

2

ఇక ఉత్తరంలోని రెండవ విషయం మనపూర్వులు ప్రయత్నిస్తున్న పద్ధతిలో భౌతిక, నైతిక విలువల సమన్వయం కేవలం కాంగ్రెసు భావిస్తున్న సోషలిజంద్వారానే సాధ్యమవుతూందనటం. ఈభావం ఇంకా కొంచెం క్లిష్టమయింది. మన పూర్వుల ఆశయ ఆదర్శాలేమిటికి చరిత్రపట్ల, సమాజపట్ల, ఆర్థికవిషయంపట్ల వారికి గల దృక్పథమేమిటికి పూర్వులు అంటేకనీసం నేడు మాతిన్ప్రశ్న అవతరణ సందర్భంలో గౌరవించబడుతున్న భగీరథ శివాజీ, మహావిప్లవాన్ని 1857 లో అత్యంతభక్తితో నడిపి ఆత్మార్పణచేసినవీరుడు, ఈ మాతనయుడానికి వాండీ పురుషులుగా బ్రతికి పజేసే తిలక్, చివకౌసంద, గాంధీజీ వగైరాల ఆశయాలేమిటికి వారదృష్టిలో మన వ్యవస్థల పరిష్కారమార్గాలేమిటికి అనలవాటి సమస్యలేమిటికి

అదే సోషలిజం అని మూలనీయాప్రభృతులనటం కొంచెం సాహసమే అధునిజమైనసోషలిజమయితే, కనీసం మూడు కాంగ్రెసుకు నేడు ఆరాధ్యదైవమని అని ప్రచారం చేయబడుతున్న మహాత్ముడే దానికి ఎందుకు తగిన ప్రభావాన్నీయలేదు? ఒకవేళ రామరాజ్యం. సోషలిజం పర్యాయపదాలా? అయితే మాతనంగా ఈపదాన్ని వాడి బాధపడే బదులు దానిని వదిలివేయరాదా?

ఒక విషయం నిజం. తప్పుపట్టవలసేందుకు ఈదేశంలోని పరిస్థితులకు, పరంపరకు అనుగుణంగా నిర్మించదలచుకున్నాం అనటంకంటే మంచి చూస్తాంలేదు. ఉదాహరణకు, మనిషి స్వల్పంగా మన అభిప్రాయాలను మలచిందని పాపించి, మన దృష్టిలో సోషలిజం, కమ్యూనిజం భేదాలను కాస్పందుకు ప్రయత్నిస్తే తీవంగా విమర్శించిన శ్రీ యాడిన్ కూడా, తన వ్యాహాన్ని ముగిస్తూ చివరిపేరాలో ఈ విధంగా అంటాడు "ఈ మహోన్నత లక్ష్యాన్ని సాధించేందుకు ఏవిధమైన పథకాలు వేయాలనేది భారతీయులు తేల్చుకోవలసినవిషయం. వారు సరిచేసుకోగలరు, పద్ధతులు భారతదేశంయొక్క చారిత్రక, సాంస్కృతిక ఆర్థిక రాజకీయ పరిస్థితులమీద ఆధారపడి ఉంటాయి" మరి సామాన్యుల దృష్టిలో శ్రీ యాడిన్, మూలనీయులకుగల భేదమేమిటి? బహుశా భారతకమ్యూనిస్టుపార్టీ కాబోదతిలో కృషి చేస్తున్నాడని చెప్పతుందేమో!

కాబట్టే మే 1 తేదీన తిరువాలిలో జరిగిన బహిరంగసభలో శ్రీ సుందరయ్యగారు పండిట్ జీకి రష్యాకమ్యూనిజం, కృశ్చేవ్ మంచివాడయి, చెకాకమ్యూనిజం మంచిదికాకుండా, భారతకమ్యూనిజం అసలు పనికిరాకుండా పోయిందా అని ప్రశ్నించారు. మూలనీయాగారి ఉత్తరంలో కూడా ఉపహరించబడిన కమ్యూనిజం భారతకమ్యూనిస్టుపార్టీదికాని రష్యా, చైనాలదికాదు.

3

తరువాతి ఆరోపణ "exploiters" విషయం! బహుశా ఆ విషయం అప్పుడు జరిగిన ధాన్యపు వ్యాపారస్థుల పథమీద విసురు అయిఉండవచ్చు. కాని ఇది చాలా విచారించ వలసిన విషయం నేడు దేశంలో 18 పంటల్ల రాలనుంచి కాంగ్రెసు పరిపాలనఉంది. సుంకాంగము వారి చేతుల్లో ఉంది. వివరితమైన అభిప్రాయాలున్నాయి. అయినా ఇంకా దోపిడీ కేంద్రప్రభుత్వ మంత్రిఅయిన మాలవీయ దృష్టిలో సాగుతున్నదంటే అది వారిలో నే ఉన్నమాటా.

దీనికి కారణం ఒకటే కంచేచేను మేస్తున్నది. కొద్ది ఉదాహరణలు మనలాంటివాయిలో చాలే సూ! పేట ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులలో ఒకరు వ్యాపారస్థానాన్ద్వారా ఎం.ఎల్.ఎ. పదవి కోల్పోయారు. పై ఎల్వసు సులో కాంగ్రెసు పరాజయంపొందింది. ఇంకొక కార్యదర్శి అన్నార్యాన పడుస్తున్న మార్కెటింగ్ కమిటీమీద అవినీతి ఆరోపణలు కాంగ్రెసు ఎం. ఎల్. ఎలు బహిరంగ సభలలో చేస్తున్నారు. ఒక మంత్రిపదవికోసం అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి పరుగెత్తుకొచ్చాడు. ఇంకా ఎంకావాలి. లోతుకుపోవలసరంలేదు.

దోపిడిని భరించవచ్చేమో! ఎప్పుడైనా చట్టం వారిని నొక్కవచ్చు. కాని దోపిడీ ద్వారా అధికారాన్ని సంపాదించి, దానిద్వారా దోపిడీ చేస్తూ దోపిడీని నిందించడం పరమ భయంకరం, అసహ్యంకూడా. ఉదాహరణకు పండిట్ జీ చెంచుపిరారులో ఇచ్చిన పలుకారం ఇంతమట్టుకు ఎంతిమంది కాంగ్రెసు కావసభ్యులు తమ ఆస్తి వివరాలు దాఖలుచేశారు?

కాబట్టే ఈ పరిస్థితులలో శ్రీ మాలవీయా ఉత్తరం పశ్చాత్తాపాన్ని కలుగచేస్తూ, ఆలోచనను రేకెత్తిస్తుంది.

కాంగ్రెస్ కార్యదర్శి

శ్రీ

కాకుమాను తారానాథ్

బి. కాం., బి. యల్.

గ్రామాలకు సహాయం

గాంధీ స్మారక నిధి ఆంధ్రశాఖ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 8: కడప, మహబూబ్ నగర్ జిల్లాలలో కొన్ని నిర్మిత గ్రామకాన గ్రామాలకు సర్వోదయ సంఘాల ద్వారా కొంత ఆర్థిక సహాయం చేయాలని నిన్న సాయంకాలం ఇక్కడ గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ తీర్మానించింది.

ఈ సమావేశం పటమటలోని పరిశ్రమ భవనంలో నిధి ఆంధ్రశాఖ అధ్యక్షుడు డా॥ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ప్రభాకర్ జీ, మూరిరాజు, పోతూరి వాసుభూషణం, రామనాథన్, రామానుజీ. గాంధీ ప్రచురణాలయ సంపాదకుడు ప్రేమల్లా ప్రకడ రామచంద్రరావు, కొమ్మాలీ తారాయయ్య, కిలారు లక్ష్మీనారాయణ ప్రత్యేకాహ్వానంపై పాల్గొన్నారు.

తెలంగాణాలోని మునగాల ప్రాంతంలో సాధు సుబ్రహ్మణ్యం వాయకత్వాన మద్యనిషేధ ప్రచారోద్యమం సాగిస్తున్న గాంధీదండుకు కొంత ఆర్థిక సహాయం చేయాలనీ, చిత్తూరుజిల్లాలోని కాకేటినగర్ లో గ్రామదాన కేంద్రాన్ని నెలకొల్పాలని సమావేశం తీర్మానించింది.

పశ్చిమగోదావరి జిల్లాలోనిఫతేపురం (చినపండ్రి కొలను)లో గ్రామదాన కేంద్ర స్థాపనకు పదిఎకరాల పల్లపు సాగు భూమిని తాము విరాళంగా ఇవ్వనున్నట్లుగా సదస్యుడు శ్రీ యార్లగడ్డ సమావేశంలో వెల్లడించారు.

తత్వప్రచార కేంద్రం భవన ప్రారంభోత్సవం

పటమటలోని గాంధీతత్వ ప్రచార కేంద్రం నూతన భవనానికి ఈరోజు ఉదయం గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రారంభోత్సవం జరిపారు.

ఈభవనాన్ని కట్టేందుకు ఆంధ్రదేశ గ్రంథాలయ ధర్మకర్తలకు ఐదువేల రూపాయలు మంజూరుచేస్తూ, గాంధీ స్మారకనిధి సంఘం నిన్న తీర్మానించింది. గాంధీ స్మారకనిధివారు నిర్వహించేవరకు తత్వప్రచార కేంద్రం ఈ భవనంలో ఉంటుంది.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సమావేశం

ఆంధ్రదేశ గ్రంథాలయ ధర్మకర్తలు నిన్న సాయంకాలం యిక్కడ సర్వోత్తమ భవనంలో శాసన సభ్యుడు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు అధ్యక్షతను సమావేశమై గ్రంథాలయం అధ్యక్షుడు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులనికి, సభ్యత్వానికి శ్రీ టి. కృష్ణయ్య చౌదరి యిచ్చిన రాజీనామాను ఆమోదించారు. ధర్మకర్తలలో ఏర్పడిన ఖాళీకి శ్రీ ఈడుపుగంటి కోదండరామయ్యను ఎన్నుకున్నారు. ఆంధ్రదేశ గ్రంథాలయం అధ్యక్షుడు గా శ్రీ కోటాటి జానకీనారాయణరావు ఎన్నికైనందుకు అభినందిస్తూ తీర్మానించారు.

అని ప్రశ్నించారు. మాలవీయాగారి ఉత్తరంలో కూడా ఉపహరించబడిన కమ్యూనిజం భారతకమ్యూనిస్టుపార్టీదికాని రష్యా, చైనాలదికాదు.

3

తరువాతి ఆరోపణ "exploiters" విషయం! బహుశా ఆ విషయం అప్పుడు జరిగిన ధాన్యపు వ్యాపారస్థుల పథమీద విసురు అయిఉండవచ్చు. కాని ఇది చాలా విచారించ వలసిన విషయం నేడు దేశంలో 18 పంటల్ల రాలనుంచి కాంగ్రెసు పరిపాలనఉంది. సుంకాంగము వారి చేతుల్లో ఉంది. వివరితమైన అభిప్రాయాలున్నాయి. అయినా ఇంకా దోపిడీ కేంద్రప్రభుత్వ మంత్రిఅయిన మాలవీయ దృష్టిలో సాగుతున్నదంటే అది వారిలో నే ఉన్నమాటా.

దీనికి కారణం ఒకటే కంచేచేను మేస్తున్నది. కొద్ది ఉదాహరణలు మనలాంటివాయిలో చాలే సూ! పేట ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శులలో ఒకరు వ్యాపారస్థానాన్ద్వారా ఎం.ఎల్.ఎ. పదవి కోల్పోయారు. పై ఎల్వసులో కాంగ్రెసు పరాజయంపొందింది. ఇంకొక కార్యదర్శి అన్నార్యాన పడుస్తున్న మార్కెటింగ్ కమిటీమీద అవినీతి ఆరోపణలు కాంగ్రెసు ఎం. ఎల్. ఎలు బహిరంగ సభలలో చేస్తున్నారు. ఒక మంత్రిపదవికోసం అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి పరుగెత్తుకొచ్చాడు. ఇంకా ఎంకావాలి. లోతుకుపోవలసరంలేదు.

దోపిడిని భరించవచ్చేమో! ఎప్పుడైనా చట్టం వారిని నొక్కవచ్చు. కాని దోపిడీ ద్వారా అధికారాన్ని సంపాదించి, దానిద్వారా దోపిడీ చేస్తూ దోపిడీని నిందించడం పరమ భయంకరం, అసహ్యంకూడా. ఉదాహరణకు పండిట్ జీ చెంచుపిరారులో ఇచ్చిన పలుకారం ఇంతమట్టుకు ఎంతిమంది కాంగ్రెసు కావసభ్యులు తమ ఆస్తి వివరాలు దాఖలుచేశారు?

కాబట్టే ఈ పరిస్థితులలో శ్రీ మాలవీయా ఉత్తరం పశ్చాత్తాపాన్ని కలుగచేస్తూ, ఆలోచనను రేకెత్తిస్తుంది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.

ఆంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

మంగళవారం, మే 10:

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6 40 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 7-15 విజయవాడనుండి 7-45 సంగీత శిక్షణ 8-15 హిందీ వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠము.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 కమారి పి. సి. ఖయాల్ అజయవిలాస్ 1-30 వాద్య గోష్ఠి 2 00 విజయవాడ 2-10 ఉ. వా. 2-20 కథలు 2-30 వాతావరణ సూచన.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6 15 కన్నడ శ్రోతలకు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సాహిత్యసంధిని (విజయవాడనుండి రిలే) 7.45 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగము) (ఉర్దూ) (8-50 శ్రోతల కోరినపాటలు 8-8 పిన్న: కుమారి ఖయాల్ 9.15 ఉ. వా. 9-30 యశోధర (నాటిక 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

హైదరాబాదు (బి)

(42.02 మీటర్లు)

6-30 ఎ వరకు 8-45 ప్రసారసమాప్తి

(80.86 మీటర్లు)

మ॥ 1-30 ఎ వరకు 2-00 ఎస్. పద్మ ఎస్. రాజకుమారి 2 30 వాతావరణసూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరకు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థులకార్యక్రమము 7-30 ఎ వరకు 7-65 శాస్త్రీయ సంగీతము 8-00 ఎ వరకు 9-15 ఎస్. పద్మ, ఎస్ రాజకుమారి 9-30 ఎ వరకు 10-30॥ వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 వాద్య సంగీతం 6.40 భక్తిరంజని 7-15 చదలవాడ సుబ్బయ్య: వయోలిన్ 7-45 సంగీత శిక్షణ 8-15 హిందీ వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-0 సంగీతం 1-30 మరి మాసు మల్లాచ్ఛాస్త్రి.

సా॥ 6-0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్య సంధిని 7-45 హరి మానుమల్లాచ్ఛాస్త్రి 8-0 చదలవాడ సుబ్బయ్య: వయోలిన్ 8-30 శ్రోతల కోరినపాటలు 9-15 ఆకాశవాణి వాద్య బృందము 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6.55 సుంకరి గానం 7 తమిళ న్యూస్ రీల్ 7.10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తి. వా. 7.20 వి. హరిహర అయ్యర్: వయోలిన్ తిరుపుగర గీతం.

మ॥ 1 భజన కీర్తనలు 1-15 వాద్య గోష్ఠి 1-30 గానసుందరి 1-40 హిం. వా. 1-50 గీతసుందరి 2 తి. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 లక్ష్మి పటరాజన్ 6-05 ప్రాంతీయ కెయిరికర్ 6-15 గ్రామస్థులకు (తమిళము) 7-15 తి. వా. 7-30 చిత్రగానం 7-45 లలితా భాను 0 సంగీతమాల 9-15 హిందీపాఠము 9-30 తి

నాగపూర్‌లో కర్ఫ్యూ పొడిగింపు

నాగ విదర్భ ఆందోళన సమితి నాయకుని అరెస్టు

నాగపూర్, మే 7: శనివారం ప్రారంభంలో నాగపూర్ నగరంలో కల్లోలానికి గురిఅయిన ప్రాంతాలలో అమలుపరిచిన 'కర్ఫ్యూ' వేటి రాత్రినుంచి మరి 24 గంటల పేపు పొడిగించినట్లు నాగపూర్ డివిజన్ కమిషనర్ ప్రకటించారు.

నాగపూర్ తూర్పు ప్రాంతంలో అయిదుగురికి మించి చేరకూడదని నిషేధిస్తూ 144 వ సెక్షన్ క్రింద జారీచేసిన ఉత్తర్వులూ ఆదివారం నాటికి అమలులో ఉంటుంది. అదే విధంగా బొమ్మలను ఊరేగించడం కాస్త ఆయుధాలు దగ్గర ఉంచుకోవడం నిషేధించే ఉత్తర్వులూ మే 15 వ తేదీవరకు అమలులో ఉంటుంది.

నాగపూర్ నగరంలోని కల్లోలిత ప్రాంతాలలో ఈనాటి ఎలాంటి సంఘటనలు జరుగలేదు. అయినా పోలీసులు అప్రమత్తులై ఉన్నారని అధికారులు చెప్పారు.

నాగవిదర్భ ఆందోళన సమితి నాయకుడు శ్రీ 'బాబూరావ్ హర్కారే'తో 35 మందిని పోలీసులు నేడు అరెస్టు చేశారు.

శ్రీ హర్కారే అరెస్టు అయిన కారణంచేత నాగపూర్‌లో సహీద్ చౌక్‌లో ఎప్రిల్ 25 వ తేదీని స్థాపించిన 'విదర్భ మండల్' విగ్రహాన్ని నేడలో కలపడాన్ని నాయిదా వేసినట్లు తాత్కాలిక ప్రకటించారు.

వ్యావసాయక ఉత్పత్తి పెరుగుదల

20 బ్లాకులలో పథకం అమలు

హైదరాబాద్, మే 8: వ్యవసాయోత్పత్తిని అధికముచేయుటకు భారత ప్రభుత్వమువారు తయారు చేసిన ప్రయోగాత్మక పథకమును ఇరవై సమితిస్థానములలో బ్లాకుకు పదిగ్రామాల చొప్పున ప్రతిచోట్లలో అమలు జరపాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు వ్యవసాయ మంత్రి శ్రీ పిడికిలి రంగారెడ్డి ఇవాళ ఇక్కడ చెప్పారు.

ఈ పథకమునందు చిన్నవ్యవసాయదారులకు, కౌలుదారులకు గ్రామసాయంలో కుటుంబ ప్రాతిపదికను నిర్ణయించే ఉత్పత్తి పథకాల ఆధారముగా ఉత్పత్తిని అధికము చేయుటకుగాను ఆర్థిక సహాయం పూర్తిగా ఇవ్వబడును మంత్రి తెలియజేశారు. ఈ పథకము అమలుకు ఎంపికచే గ్రామాలలో సమర్థమైన సహకారసంఘము ఉండాలి, ఆందు కోసము ఎన్నిక అయిన గ్రామాలలో గ్రామసేవకులు, తదితర సహకారాభివృద్ధి కార్యక్రమ సిబ్బంది సహకారముతో ఉత్పత్తి పథకాలను రూపొందిస్తారు.

ఈ పథకము క్రింద బోరులతో సహా నీటిపారుదల సౌకర్యాలను సంపూర్ణముగా వినియోగిస్తారు. మేలురకము విత్తనాలను ప్రచారంచేసి సూదిగా దుబ్బు ఇవ్వజాలని బారీకి పరిశుభ్రపరచే పద్ధతి, రసాయన ఎరువులు, పురుగుమందులు, నాటు ఎరువులను తగినంతగా సరఫరాచేసి వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమమును సహకారపద్ధతియందో ముడిపెడతారు. ప్రతిపనికూను కేంద్ర బ్యాంకులకు, సహకారాభివృద్ధి కార్యక్రమం అధికారులకు సహకారం పుంజుకుటకు చూస్తారు.

గ్రామ పథకాలకు సంబంధించిన పరికరాలు, పరపతి, విక్రయముల కార్యాలను డిప్యూటీ రిజిస్ట్రారుకు అప్పగించనున్నారని, జాతీయ సిబ్బంది సహకారంతో జిల్లా వ్యవసాయోద్యోగి ఉత్పత్తి పథకాలను తయారుచేసారని శ్రీరంగారెడ్డి చెప్పారు. ఈ సందర్భంలో జరిగే కృషిని అందుకు సంబంధించిన పంచాయతీ సమితికి తెలియజేస్తారు.

ఈ సందర్భంలో అధిక సిబ్బందికి వివరంగా పుస్తకాలు జారీచేయవలసిందిగా సహకారసంఘాల రిజిస్ట్రారును వ్యవసాయశాఖ డైరెక్టరును కోరినట్లు కూడా మంత్రి చెప్పారు.

గ్రామ పంచాయతీ విలువ పరిశీలనా సంఘములకు హాజరై మంత్రి ఇవాళే తిరుపతినుండి తిరిగి వచ్చారు.

కనకుంట్ల, పేరూరు గ్రామాలకు విద్యుద్దీపాలు

హైదరాబాద్, మే 7: ఆర్థికమంత్రి శ్రీ కొను బ్రహ్మానందరెడ్డి కనకుంట్ల, పేరూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా పథకాలు ప్రారంభోత్సవం జరిపారు.

